శాతవాహనులు... సాంస్కృతిక చరిత్ర

శాతవాహనుల యుగ చరిత్ర (క్రీ.పూ. 2వ శతాబ్దం నుంచి క్రీ.శ. 2వ శతాబ్దం వరకు) శాతవాహనుల 'యుగం' దక్షిణాపథ రాజకీయ చరిత్రకు శ్రీకారం చుట్టింది. వివిధ రంగాల్లో అపారమైన కృషిచేసి, ఉత్తర-దక్షిణ దేశాల మధ్య సాంస్కృతిక వారధిని వీరు నిర్మించారు. దక్షిణాపథంలో శాతవాహనులు సుమారు నాలుగున్నర శతాబ్దాల పాటు రాజకీయ సమైక్యతను, సుస్థిరతను నెలకొల్పారు. శాతవాహన చరిత్రకు సంబంధించి అనేక విషయాలు వివాదాస్పదంగా ఉన్నాయి. అయితే వివిధ సాక్ష్యాధారాల సహాయంతో శాతవాహనుల పాలన క్రీ.పూ. 271లో ఆరంభమై, క్రీ.శ. 174లో అంతమయ్యిందని చరిత్రకారుల అభిప్రాయం. 'ఆంధ్ర శబ్దం' మొదట 'ఐతరేయ బ్రాహ్మణం'లో కన్పిస్తుంది. మత్స్య, వాయు, విష్ణు, భాగవత పురాణాల్లో ఆంధ్రుల ప్రశంస ఉంది. పురాణాలు ప్రస్తావించిన ఆంధ్ర జాతీయులు, శాసనాలు ప్రకటించిన శాతవాహన రాజుల పేర్లు ఒకటిగానే ఉన్నాయి. కొన్ని పురాణాలు ముప్పై మంది ఆంధ్ర రాజులు సుమారు నాలుగున్నర శతాబ్దాలు పాలించినట్లు చెబుతున్నాయి. కొన్ని పురాణాలు ఆంధ్రులను 'ఆంధ్ర భృత్యులని' పేర్కొన్నాయి. మొదట మౌర్య సామ్రాజ్యంలో సేవకులు(భృత్యులు)గా ఉన్న ఆంధ్రులు తర్వాత స్వతంత్రులై రాజ్యాన్ని స్థాపించారు. అందువల్ల ఆంధ్రభృత్యులుగా వర్ణించారని కొంతమంది చరిత్రకారుల వాదన. ఇంతవరకు లభించిన ఆధారాలు ప్రకారం- క్రీ.శ. 230 ప్రాంతానికి 'శాతవాహన యుగం' అంతరించినట్లు తెలియజేస్తున్నాయి. మెగస్తనీసు సంకలనం చేసిన 'ఇండికా' ప్రకారం ఆంధ్రులకు 30 ప్రాకారాలున్న కోటలున్నట్లు తెలుస్తుంది. అమరావతి ప్రాంతంలో దొరికిన 'అశోకుని స్తంభశాసనం' ఎర్రగుడి, రాజుల మందగిరి (కర్నూలు), మస్కి ప్రాంతాల్లో లభించిన శిలాశాసనాలు మౌర్యుల పాలనకు నిదర్శనాలు. అమరావతి స్తూప నిర్మాణ తొలిదశలో నిర్మించిన రాతికంచె మౌర్యుల కాలం నాటి పనితనాన్ని ప్రదర్శిస్తుంది. శాతవాహనులు గోదావరి, కృష్ణా మండల ప్రాంతాన్ని, తర్వాత పశ్చిమాన నాసిక్ వరకూ రాజ్య విస్తరణ చేశారు. అశోకుని శాసనాలు అతని రాజ్యంలో రథికులు, భజకులు, పుళిందులు, కళింగులు, ఆంధ్రులను సామంత తెగలుగా పేర్కొంటున్నాయి. శాతవాహనులు ప్రాచీన రాజధాని 'శ్రీకాకుళం'(కృష్ణా జిల్లా) అని, ఆ తర్వాత ధాన్యకటకమని, ఆ తర్వాత పశ్చిమ తీరంలో ప్రతిష్ఠానపురమని చరిత్రకారులు అభిప్రాయపడ్డారు.

అశోకుని పాలనాంతరం మౌర్య సామ్రాజ్య అంతర్భాగమైన అనేక ప్రాంతాల్లో చిన్న చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. మౌర్యుల కింద పనిచేసిన రాజోద్యోగులు స్వతంత్రించి పాలించినట్లు నాణేల ఆధారంగా తెలుస్తోంది. మహారథులు, మహా తలవరులు, మహా గ్రామికులు, మహా సేనాపతులు, కురులు, ఆనందులు, సేబకులు తెలంగాణా ప్రాంతంలో నాణేలు జారీ చేశారు. మొదటి శాతకర్ణి 'మహారథి త్రణయిక' కుమార్తె, నాగనికను వివాహమాడి, తన రాజ్యాన్ని సుస్థిరం చేసికొన్నట్లు శాసనపరమైన ఆధారం ఉంది.

ఆధారాలు

శాతవాహనుల చరిత్రకు ప్రధానమైన ఆధారాలు, మత్స్య, వాయు, బ్రహ్మాండ, భాగవత పురాణాలని చెప్పవచ్చు. సంస్కృత భాషలో శర్వవర్మన్ రాసిన కాతంత్ర వ్యాకరణం, గుణాఢ్యుడు రచించిన బృహత్కథ, హాలుని 'గాథా సప్తశతి' ఆచార్య నాగార్జుని గ్రంథాలు ముఖ్య ఆధారాలుగా ఉన్నాయి. విదేశీ రచనలు... గ్రీకు రచయిత మెగస్తనీసు 'ఇండికా', టాలమీ 'ఎ గైడ్ టు జాగ్రఫీ', హ్యూయాన్ త్సాంగ్ రచించిన సి-యూ -కీ, ప్లినీ రచనలు, 'పెరిప్లస్ ఆఫ్ ఎరిత్రియన్ సీ' (అజ్ఞాత రచయిత) గ్రంథాలతో పాటు, పురావస్తు తవ్వకాల్లో లభించిన నాణేలు, ప్రతిమలు, శాసనాలు ప్రధాన ఆధారంగా ఉంటున్నాయి. **ఉదా:** ఆంధ్రదేశంలో అశోకుని శిలా శాసనాలు మస్కి, రాజుల మందగిరి, ఎర్రగుడి ప్రాంతాల్లో లభించాయి. అదేవిధంగా పశ్చిమ ప్రాంతాలైన నాసిక్, కన్హేరి, కార్లే గుహల్లో లభించిన 'రాణీ నాగనిక' వేయించిన 'నానాఘాట్ శాసనం', గౌతమీ బాలశ్రీ వేయించిన 'నాసిక్ శిలాశాసనం', శాతవాహనుల సమకాలికుడైన కళింగాధిపతి ఖారవేలుడు వేయించిన 'హాతీగుంఫా శాసనం' ఒరిస్సా (ఉదయగిరి కొండల్లో వేశాడు), రుద్రదమనుని 'గిర్నార్ శాసనం' మొదలైనవి శాతవాహనుల చరిత్రకు మూలాధారాలుగా ఉన్నాయి. వీరి కాలంనాటి బంగారు, వెండి, తగరపు నాణేలు, బౌద్ధ అవశేషాలైన స్థూపాలు, చైత్యగృహాలు, విహారాలు ఆ కాలం నాటి సాంఘిక పరిస్థితులకు అద్దం పడతాయి.

సిముకుడు (క్రీ.పూ. 271-248)

శాతవాహన వంశ స్థాపకుడు సిముకుడు. క్రీ.పూ. 271 నుంచి 248 వరకు 23 సంవత్సరాలు పాలించాడు. ఇతడు మొదట మౌర్యుల ఆధిపత్యాన్ని అంగీకరించి, రాజకీయ జీవితాన్ని ఆరంభించినట్లు కన్పిస్తుంది. సిముకుడు మహారాష్ట్ర రాజకుమారి 'నాగనిక'ను తన కుమారుడు మొదటి శాతకర్ణికిచ్చి వివాహం చేశాడు. ఈమె నాసిక్ గుహలో వేయించిన 'నానాఘాట్' శాసనంలో సిముకుని ప్రస్తావన ఉంది. ఇతడు పుళిందులు, భోజకులు, పిటినికులు మొదలైన జాతులవారిని ఓడించాడు. సిముకుడు మొదట జైన మతస్థుడు. చివరి రోజుల్లో క్రూరుడుగా మారి, భ్రష్టుడై, హతుడైనట్లు జైన గాథల వల్ల తెలుస్తుంది. సిముకుడు జారీ చేసిన నాణేలు విరివిగా తెలంగాణా ప్రాంతంలోని కోటిలింగాల (కరీంనగర్ జిల్లా), సంగారెడ్డి, కొండాపురం, మహారాష్ట్రలోని నెవాసా, జున్నార్, అకోలా, మరట్వాడాలోని కొన్ని ప్రాంతాల్లో కర్ణాటకలోని 'సన్నతి' వద్ద విరివిగా లభించాయి. దీనిని బట్టి తొలి శాతవాహనుల రాజ్య విస్తరణ తెలంగాణా ప్రాం

తంలో ప్రారంభమై, మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక ప్రాంతాలకు విస్తరించినట్లు తెలుస్తుంది.

కాన్హ (కృష్ణుడు) క్రీ.పూ. 248–230

సిముకుని తర్వాత అతని సోదరుడు 'కాన్హ' (కృష్ణ) 18 సంవత్సరాలు పాలించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఇతని కాలంలోనే రాజధాని జున్నార్ ప్రాంతానికి మారినట్లుగా నానాఘాట్ గుహ శాసనం తెలియ జేస్తుంది. ఇతని మరణానంతరం 'సిముకుని' కుమారుడు మొదటి శాతకర్ణి సింహాసనం అధిష్టించాడు. కృష్ణుని కాలంలో నాసిక్‌లో బౌద్ధ గుహలు తొలిపించినట్లు నాసిక్ శాసనం విశదపరుస్తోంది.

మొదటి శాతకర్ణి (క్రీ.పూ. 230–220)

ఇతడు సిముకుని కుమారుడు. శాతవాహనుల్లో మూడవ రాజు. ఇతని పాలనాకాలం పది సంవత్సరాలే అయినా, అది దక్షిణా పథ చరిత్రలో ముఖ్యమైంది. ఇతని భార్య 'నాగనిక' వేయించిన నానాఘాట్ శాసనం రాతిమీద సిముకుడు, మొదటి శాతకర్ణి, నాగనిక, తదితర రాజకుమారుల బొమ్మలను చెక్కారు. శాసనంలో ఇతన్ని ఏకవీరుడని, 'శూరుడని', 'దక్షిణా పథపతి' అని వర్ణించారు. ఈ బిరుదులు ఇతని పరాక్రమాన్ని సామ్రాజ్య విస్తరణను సూచిస్తున్నాయి. ఇతడు పశ్చిమ మాళ్వా ప్రాంతాన్ని, ఉజ్జయిని 'విదిశ' వరకు విస్తరించాడు. 'అప్రతిహత చక్ర' అనే బిరుదు ఉంది. నానాఘాట్ శాసనం ప్రకారం – ఇతడు యజ్ఞాలు, యాగాలు, వైదిక క్రతువులు జరిపి, బ్రాహ్మణులకు గోవులు, గుర్రాలు, ఏనుగులు, గ్రామాలు దానం చేసినట్లు తెలుస్తోంది. ధనరూపంలో వెండి నాణేలు 'కార్షాపణలు' బ్రాహ్మణులకు దానం చేశాడు. అశ్వమేధ, రాజసూయ యాగాలు నిర్వహించి, రాజ్యాన్ని సుస్థిరం చేశాడు. రెండు అశ్వమేధ యాగాలు, ఒక రాజసూయాగం చేసిన తొలి శాతవాహన రాజు మొదటి శాతకర్ణే.

రెండో శాతకర్ణి (క్రీ.పూ. 184–128)

శాతవాహన వంశంలో ఆరో రాజు. 56 సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు. కణ్వ వంశంలో ఆఖరివాడైన సుశర్మను ఓడించి, పాటలీ పుత్రాన్ని జయించాడు. శుంగుల నుంచి మాళ్వాను జయించాడు. ఇతడు రథికుల్ని (మహారాష్ట్రులు), బీరారులోని భోజులను జయించాడు. ఇతని కాలంలోనే కళింగాధిపతి-ఖారవేలుడు వేయించిన 'హతీగుంఫా శాసనం'లో తన 11వ రాజ్య సంవత్సరంలో 'పిథుండ' నగరాన్ని నాశనం చేసినట్లు చెప్పుకున్నాడు. పిథుండ నగరం గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలుగా గుర్తించారు. ఇతడు విదేశీయులైన శక, యవన, పహ్లవులను అణచివేశాడు. ఖారవేలుని చేతిలో ఓడిపోయినట్లు తెలుస్తుంది. ఖారవేలుని మరణానంతరం ఇతడు కళింగను జయించాడు. పశ్చిమ మాళవ రాజ్యాలైన అవంతి, ఆకర స్వాధీనం చేసుకున్నాడు. శక, మగధ రాజ్యాలను జయించాడు. మగధపై ఆధిపత్యం వహించిన దక్షిణాపథ రాజులలో రెండో శాతకర్ణి ప్రథముడు.

కుంతల శాతకర్ణి

శాతవాహన రాజులలో 13వ వాడు. మాళ్వా, మహారాష్ట్ర ప్రాంతాలను శకుల నుంచి స్వాధీనం చేసుకున్నాడు. ఇతని కాలంలోనే ప్రాకృత భాష స్థానంలో సంస్కృతం రాజభాష అయింది. తాను జారీచేసిన నాణేలపై 'పాటలీపుత్ర' చిహ్నాన్ని ముద్రించాడు. ఇతని ఆస్థానంలోని శర్వవర్మన్ కాతంత్ర వ్యాకరణాన్ని, గుణాఢ్యుడు బృహత్కథను రాశారని ప్రతీతి. వాత్సాయనుని 'కామసూత్ర'లో ఈ రాజు ప్రస్తావన ఉంది.

ఆంధ్రుల చరిత్ర - బిట్స్

1.'ఆంధ్రశబ్దం' మొట్టమొదటిసారిగా ఏ బ్రాహ్మణంలో ప్రస్తావించారు?

ఎ) తైత్తరీయ బ్రాహ్మణంలో　　బి) జైమినీయ బ్రాహ్మణంలో
సి) శతపథ బ్రాహ్మణంలో　　డి) ఐతరేయ బ్రాహ్మణంలో

2.'అశోకుని శిలాస్తంభ శాసనాలు' ఆంధ్రదేశంలో ఏ జిల్లాలో బయటపడ్డాయి?

ఎ) కర్నూలు　　బి) విశాఖపట్నం
సి) మెదక్　　డి) కరీంనగర్

3.కళింగాధిపతి ఖారవేలుడు కింది శాసనాన్ని క్రీ.పూ. 161లో వేయించాడు?

ఎ) గిర్నార్ శాసనం　　బి) హాతీ గుంఫా శాసనం
సి) నానాఘాట్ శాసనం　　డి) నాసిక్ శాసనం

4.శాతవాహన రాజ్య స్థాపకుడెవరు?

ఎ) యజ్ఞశ్రీ శాతకర్ణి　　బి) గౌతమీపుత్ర శాతకర్ణి
సి) సిముకుడు　　డి) శివస్కంధుడు

5.సిముకుని నాణాలు ఆంధ్రదేశంలో ఇక్కడ లభించాయి?

ఎ) సన్నతి　　బి) మస్కి
సి) గుంటూరు　　డి) కోటిలింగాల (కరీంనగర్ జిల్లా)

6.సిముకుడు, మొదటి శాతకర్ణి, నాగనిక ప్రతిమలను ఏ శాసనంలో మలిచారు?

ఎ) దేవీ నాగనిక వేయించిన నానాఘాట్ శాసనంలో
బి) గౌతమీ బాలశ్రీ – నాసిక్ శాసనంలో
సి) రుద్రదమనుని గిర్నారు శాసనంలో
డి) ఖారవేలుని హాతీగుంఫా శాసనంలో

7.'దక్షిణా పథపతి' బిరుదు ఏ శాతవాహన రాజుకుంది?

ఎ) మొదటి శాతకర్ణి　　బి) గౌతమీపుత్ర శాతకర్ణి
సి) రెండో పులోమావి　　డి) హాలుడు

8.'కార్షాపణులు' అంటే ఏమిటి?

ఎ) గోవులు　　బి) స్తూపాలు
సి) గృహాలు　　డి) వెండి నాణేలు

9.కణ్వవంశంలో చివరివాడైన సుశర్మను ఓడించి పాటలీపుత్ర నగరాన్ని ఏ శాతవాహన రాజు జయించాడు?

ఎ) మొదటి శాతకర్ణి　　బి) రెండో శాతకర్ణి

సి) గౌతమీపుత్ర శాతకర్ణి డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

సమాధానాలు

1)డి 2)ఎ 3)బి 4)సి 5)డి
6)ఎ 7)ఎ 8)డి 9)బి

శాతవాహనులు... సాంస్కృతిక చరిత్ర2

హాలుడు (క్రీ.శ. 6, 7 శతాబ్దాలు)

శాతవాహన రాజులలో హాలుడు 17వ రాజు. ఇతని కాలంలో 'ప్రాకృత భాష'కు మంచి ప్రోత్సాహం లభించింది. ఇతడు 700 శృంగార గాథలను 'మహారాష్ట్రీ ప్రాకృత భాష'లో, 'గాథా సప్తశతి' అనే పేరుతో కావ్య సంకలనం చేశాడు. ఇతనికి 'కవి వత్సలుడు' అనే బిరుదు ఉంది. తర్వాత కాలంలో వచ్చిన 'కుతూహలుని' లీలావతి పరిణయం (కావ్యం) ప్రకారం హాలుడు సింహళ రాకుమారిని గోదావరి తీరం, ద్రాక్షారామంలో వివాహమాడినట్లు తెలుస్తోంది. హాలుడు ఒక్క సంవత్సరమే రాజ్యమేలాడు. ఇతని మరణానంతరం క్షహారటులు, క్షాత్రపులు విజృంభించి శాతవాహన రాజ్యం పశ్చిమ ప్రాంతాన్ని ఆక్రమించారు.

హాలుని తర్వాత వచ్చిన నలుగురు శాతవాహన రాజులు అతి స్వల్పకాలం 12 సంవత్సరాలు పాలించారు. అదేకాలంలో శకులు, గ్రీకులు ప్రాబల్యంలోకి వచ్చారు. ఉజ్జయిని రాజు గార్దభిల్లా కుమారుడు 'విక్రమాదిత్యుడు' శకులను ప్రతిష్ఠానపురం నుంచి తరిమి వేసి, దాని విజయ చిహ్నంగా 'శక సంవత్సరాన్ని' ప్రారంభించాడు.

గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.శ. 62–86)

శాతవాహన రాజులలో 23వ వాడు, అగ్రగణ్యుడు, గొప్ప విజేత. శాతవాహనులలో తమపేరుతో పాటు తల్లిపేరును జతపర్చుకొనే సంప్రదాయం గౌతమీపుత్ర శాతకర్ణితోనే ప్రారంభమయ్యింది. ఇతని తల్లి గౌతమీ బాలశ్రీ వేయించిన 'నాసిక్ శాసనం' ఇతని దిగ్విజయాలను, శౌర్య–పరాక్రమాలను విశదపరుస్తుంది. ఇతనికి సంక్రమించిన రాజ్యం తెలంగాణ, ఉత్తర కర్ణాటక, విదర్భ, దక్షిణ మహారాష్ట్ర ప్రాంతాలకు పరిమితమయింది. గౌతమీపుత్ర శాతకర్ణి క్రీ.శ. 80లో జైత్రయాత్రలు ప్రారంభించాడు. తన పూర్వీకులు కోల్పోయిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. ఇతడు అసక (నిజామాబాదు–గోదావరి జిల్లాలు), ములక (పైథాన్), సౌరాష్ట్ర (కతియవాడ్), కుకుర (తూర్పు రాజస్థాన్), విదర్భ (బీరారు), అవంతి (పశ్చిమ మాళవం), ఆకర (తూర్పు మాళవం) అపరాంతం (నాసిక్, కార్లే, ఉత్తర మహారాష్ట్ర) మొదలైన ప్రాంతాలను ఆక్రమించాడు. వింధ్య, సహ్యాద్రి, కన్హేరి, మహేంద్రగిరి మొదలైన పర్వత ప్రాంతాలను జయించాడు. ఇతని రాజ్య సరిహద్దులు రెండువైపులా సముద్ర పర్యంతం వ్యాపించినట్లు తెలుస్తుంది. శకులు, యవనులు, పహ్లవులను జయించాడు.

గౌతమీపుత్ర శాతకర్ణికి ఏక బ్రాహ్మణ, ఆగమనిలయ, క్షత్రియ దర్పమాన మర్ధన, త్రిసముద్రతోయపీతవాహనుడు, ఏకశూరుడు అనే బిరుదులున్నాయి. వైదిక మతాన్ని పోషించాడు. వర్ణ సాంకర్యాన్ని అరికట్టాడు. బ్రాహ్మణులకు ఆశ్రయమిచ్చాడు. 'ధన కటక స్వామి' అనే బిరుదు ఉన్నట్లు నాసిక్ శాసనం పేర్కొంది. ఇతడు క్షహరాట–క్షాత్రపులను నిర్జించి, 'క్షహరాట–వశ–నిరవశేషకర' అనే బిరుదు పొందాడు. గౌతమీపుత్ర శాతకర్ణి నిజంగా శాతవాహన 'కుల–యశ ప్రతిష్ఠాపనకరుడే'నని చెప్పక తప్పదు.

పశ్చిమ క్షాత్రపులు (శకులు)లలో నహపాణుడు గొప్ప దండయాత్రికుడుగా పేరు పొందాడు. ఇతని రాజ్యం కతియవాడ్ (గుజరాత్). ఉత్తర–దక్షిణ మహారాష్ట్ర ప్రాంతం, కొంకణ ప్రాంతాలను జయించాడు. పెరిప్లస్ ఎరియత్రిన్ సీ రచనల ప్రకారం నహపాణుని కాలంలో గ్రీకు దేశస్థుల ఓడలు శాతవాహనుల ఓడరేవులైన కళ్యాణ్‌కు వచ్చి, అక్కడ నుంచి బారీగాజ్ (బ్రోచ్)కు వచ్చేవి అని పేర్కొన్నాడు. నహపాణుని రాజధాని మిన్నగార (దోహద్). ఇది ఉజ్జయినీ–బ్రోచ్‌ల మధ్య ఉంది. క్షాత్రప నహపాణుని నాణేలు జోగల్‌తంబి (మహారాష్ట్ర) వద్ద అత్యధికంగా లభించాయి. (సుమారు 13,270 నాణేలు) నహపాణున్ని జయించిన సందర్భంలో గౌతమీపుత్ర శాతకర్ణి వీటిలో సగం నాణేలపై తన బొమ్మను ముద్రించాడు. గౌతమీపుత్ర శాతకర్ణి జారీచేసిన మరికొన్ని నాణేలు ఆంధ్రదేశంలో గుంటూరు ప్రాంతంలోని ధాన్యకటకం (అమరావతి), చేబ్రోలు, మాచర్ల, మాడుగుల, గోలి మొదలైన స్థావరాల్లో లభించాయి. ఇతని కాలంనాటి టంకశాల, మూసకట్లతో (Moulds) సహా విజయపురి (నాగార్జునకొండ) ప్రాంతాల్లో లభించాయి.

వాసిష్ఠీపుత్ర రెండో పులోమావి (క్రీ.శ. 86–114)

గౌతమీపుత్ర శాతకర్ణి మరణానంతరం అతని కుమారుడు రెండో పులోమావి రాజ్యానికొచ్చాడు. ఇతడు 24 సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు. ఇతని నాణేలు గుంటూరు, గోదావరి, గిద్దలూరు ప్రాంతాలలో లభించాయి. ఇతని శాసనాలు నాసిక్, కార్లే, అమరావతి ప్రాంతాలలో లభించాయి. ఉజ్జయిని పాలకుడైన 'చష్టనుడు' ఇతని సమకాలికుడు. చష్టనుడు కనిష్కుని సామంతరాజు. పులోమావిని అణచివేయడానికి దక్షిణాపథానికి కనిష్కుడు, చష్టనుడిని పంపాడు. పులోమావి తర్వాత శివశ్రీ, శివస్కంధుడు రాజ్యానికొచ్చారు. వీరి అసమర్థ పాలనతో శాతవాహన రాజ్యం ముక్కలైంది. కడపటి శాతవాహనులలో ప్రముఖుడు గౌతమీపుత్ర యజ్ఞశ్రీ (క్రీ.శ. 128–157). ఇతడు 29 సంవత్సరాలు రాజ్యపాలన చేశాడు. ఇతడు కార్ధమక వంశంలో చష్టనుని మనుమడైన రుద్రదాముని చేతిలో యజ్ఞశ్రీ ఓడిపోయాడు. ఇతని నాణేలు బీరారు, కొంకణ, సౌరాష్ట్ర, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో లభించాయి. ఓడ బొమ్మ గల ఇతని నాణేలు ఆంధ్రరాజుల నౌకాయాన బలాన్ని సూచిస్తున్నాయి. మహాయాన శాఖకు చెందిన ఆచార్య నాగార్జునుడు ఇతనికి మిత్రుడు. వీరిద్దరి మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలే 'సుహృల్లేఖ' గ్రంథంగా వచ్చింది. యజ్ఞశ్రీ శాతకర్ణి విజయపురి (నాగార్జున కొండ)లో పారావత మహా విహారాన్ని నిర్మించాడు.

టిబెట్టు, చైనా గ్రంథాల ప్రకారం... ధాన్యకటకం (అమరావతి) మహా స్థూప శిలాప్రాకారాన్ని నాగార్జునుడు నిర్మించినట్లు తెలుస్తుంది. యజ్ఞశ్రీ శాతకర్ణి కడపటి శాతవాహన రాజుల్లో గొప్పవాడుగా గుర్తింపుపొందాడు. ఇతనికి త్రిసముద్రాధిపతి అనే బిరుదు ఉంది. ఇతని తర్వాత శాతవాహన రాజ్యం క్షీణించింది. చిట్టచివరి రాజు మూడో పులోమావి కాలంలో ఈ రాజ్యం పూర్తిగా అంతరించింది. క్రీ.శ. 225లో సామంతరాజులైన అభీరులు, చుటునాగులు, ఇక్ష్వాకులు, పల్లవులు తిరుగుబాటు చేసి దక్షిణాపథంలో స్వతంత్ర రాజ్యాలు ఏర్పాటు చేశారు.

ఆంధ్రుల చరిత్ర - బిట్స్

1. ఏ శాత వాహన రాజుల కాలంలో ప్రాకృత భాష స్థానంలో 'సంస్కృత భాష' రాజభాష అయింది?

ఎ) సిముకుడు బి) రెండో శాతకర్ణి
సి) గౌతమీపుత్ర శాతకర్ణి డి) కుంతల శాతకర్ణి

2. 'గాథా సప్తశతి' కావ్యాన్ని హాలుడు ఏ భాషలో సంకలనం చేశాడు?

ఎ) మహారాష్ట్రీ ప్రాకృత భాష బి) సంస్కృత భాష
సి) బ్రిజ్ భాష డి) తెలుగు భాష

3. 'లీలావతి పరిణయ కావ్య' గ్రంథ రచయిత ఎవరు?

ఎ) హాలుడు బి) కుతూహలుడు
సి) రుద్రదాముడు డి) కుంతల శాతకర్ణి

4. శకులను ప్రతిష్ఠానపురం నుంచి తరిమివేసి, దాని విజయ సూచికంగా 'శక సంవత్సరాన్ని' ప్రారంభించింది?

ఎ) విక్రమాదిత్యుడు (ఉజ్జయిని) బి) రుద్రదాముడు
సి) నహపాణుడు డి) భూమికుడు

5. క్షత్రియ దర్పమాన, త్రిసముద్ర తోయ పీతవాహన, క్షహ రాప-వశ-నిరవశేషకర, ధనకటక స్వామి అనే బిరుదులు ఏ శాతవాహన రాజుకున్నాయి?

ఎ) మొదటి శాతకర్ణి బి) రెండో శాతకర్ణి
సి) రెండో పులోమావి డి) గౌతమీపుత్ర శాతకర్ణి

6. శకరాజైన నహపాణుని రాజధాని ఏది?

ఎ) మిన్నగార (దోహద్) బి) బ్రోచ్
సి) కళ్యాణ్ డి) ప్రతిష్ఠానపురం

7. శకరాజైన నహపాణుని నాణేలు ఎక్కడ లభించాయి?

ఎ) ఉజ్జయిని బి) నాసిక్
సి) జోగల్‌తంబి డి) రాయచూర్ దోబ్

8. ఉజ్జయిని పాలకుడైన 'చష్టనుడు' ఏ శాతవాహన రాజుకు సమకాలికుడు?

ఎ) రెండో పులోమావి బి) యజ్ఞశ్రీ శాతకర్ణి
సి) గౌతమీపుత్ర శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

9. కడపటి శాతవాహన రాజులలో ప్రసిద్ధుడెవరు?

ఎ) శివశ్రీ బి) శివస్కంధుడు
సి) గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి డి) మూడో పులోమావి

10. 'త్రిసముద్రాధిపతి' అనే బిరుదు ఏ శాతవాహన రాజుకుంది?

ఎ) యజ్ఞశ్రీ శాతకర్ణి బి)గౌతమీపుత్ర శాతకర్ణి
సి) మూడో పులోమావి డి) రెండో శాతకర్ణి

11. విజయపురి(నాగార్జున కొండ)లో పారావత మహా విహారాన్ని నిర్మించిందెవరు?

ఎ) రెండో శాతకర్ణి బి) హాలుడు
సి) సిముకుడు డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

12. రెండు అశ్వమేధ యాగాలు, ఒక రాజసూయాగం చేసిన తొలి శాతవాహన రాజెవరు?

ఎ) మొదటి శాతకర్ణి బి)గౌతమీపుత్ర శాతకర్ణి
సి) రెండో పులోమావి డి) హాలుడు

13. 'ధనకటక స్వామి' అనే బిరుదు ఏ శాతవాహన రాజుకు ఉంది?

ఎ) సిముకుడు బి) మూడో పులోమావి
సి) గౌతమీపుత్ర శాతకర్ణి డి) రెండో శాతకర్ణి

14. శాతవాహన వంశంలో చిట్టచివరి రాజు ఎవరు?

ఎ) మూడో పులోమావి బి) విజయశ్రీ
సి) చందశ్రీ డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

15. ఏ శాతవాహన రాజు తాను జారీచేసిన నాణేలపై ఓడ గుర్తుల్ని ముద్రించాడు?

ఎ) యజ్ఞశ్రీ శాతకర్ణి బి)గౌతమీపుత్ర శాతకర్ణి
సి) రెండో శాతకర్ణి డి) సిముకుడు

సమాధానాలు

1) డి 2) ఎ 3) బి 4) ఎ 5) డి
6) ఎ 7) సి 8) ఎ 9) సి 10) ఎ
11) డి 12) ఎ 13) సి 14) ఎ 15) ఎ

శాతవాహనుల చరిత్ర సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

శాతవాహనుల పరిపాలనలో 'అమాత్యుడు', 'రాజామాత్యుడు', మహామాత్యుడు, భాండారికుడు, హేరణిక, లేఖకుడు, మహా సేనాపతి, మహాతరకుడు వంటి ఉద్యోగుల పేర్లు కనిపిస్తాయి. వీరందరూ రాజ్య పరిపాలనలో ముఖ్యపాత్ర వహించినవారే! 'భూమిశిస్తు' ప్రభుత్వానికి ముఖ్య ఆదాయం. రైతు పండించిన పంటలో 1/6 వంతు శిస్తుగా ఉండేది. వృత్తిపన్ను, రేవులు, రహదార్లపై సుంకాలుండేవి. ఎగుమతులు- దిగుమతులపై సుంకాలు, ఉప్పు పన్ను, సామంతరాజుల కప్పాలు, బహుమతులపై పన్నులు విధించేవారు. పన్నులు ధన-వస్తు రూపంలో చెల్లించేవారు. సైన్యం, పౌర పరిపాలనలో ఉద్యోగుల జీతాలు ప్రభుత్వమే భరించేది. వీరికాలంలో వెండి నాణేలను 'కార్షాపణులని' పిలిచేవారు. వెండితో పాటు రాగి, తగరం, సీసం నాణేలను కూడా ముద్రించేవారు. శాతవాహనులు బలవత్తరమైన సైన్యాన్ని పోషించారు. సైన్యంలో గజ, తురగ, పదాతి, నౌకాదళ, శాఖలుండేవి. కత్తులు, ఈటెలు, బల్లేలు, గండ్ర గొడ్డళ్లు, డాలు వంటి ఆయుధాలున్నాయి.

సాంఘిక పరిస్థితులు

శాతవాహనుల కాలంలో సంఘంలో 'చాతుర్వర్ణ వ్యవస్థ' ఏర్పడింది. పితృస్వామ్య ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉండేది. శాతవాహనుల సమకాలికులైన శకులు, యవనులు, పహ్లవులు మొదలైన విదేశీయులు భారతీయ మత సంప్రదాయాలను అనుసరించి, సమాజంలో విలీనం కావడం ఆ కాలంనాటి సాంఘిక మార్పుల్లో ప్రధానమైంది. ఉదారహణకు శకరాజైన 'రుషభదత్తుడు' కాశీ తీరంలోని పుష్కర ప్రాంతానికి యాత్రలు చేసి, బ్రాహ్మణులకు గోవులు, గ్రామాలు దానాలు చేశాడు. ధర్మ దేవ, రిషభదత్త, అగ్నివర్మన్ అనే భారతీయ సంప్రదాయ పేర్లను విదేశీయులు పెట్టుకున్నారు. శకరాజైన 'రుద్రదామనుడు' తన కుమార్తె 'రుద్రదమనికను' శాతవాహన రాజైన శివశ్రీ శాత కర్ణికిచ్చి క్రీ.శ. 130-150 మధ్యకాలంలో పెళ్లి చేశాడు. అందుకే సంఘంలో వర్ణరక్షణ అవసరమని, గౌతమీపుత్ర శాతకర్ణి వర్ణ సాంకర్యాన్ని మాన్పించి, వర్ణాశ్రమ ధర్మాలను పరిరక్షించడానికి ఎంతో కృషి చేసినట్లు పూర్వ చరిత్రకారులు పేర్కొంటున్నారు. శాతవాహనులు బ్రాహ్మణులని చెబుతారు. అయితే శాసనాల్లో ఆ విషయాన్ని ఎక్కడా పేర్కొనలేదు. మహారాష్ట్ర నాసిక్ గుహాలయంలోని గౌతమీ బాలశ్రీ వేయించిన శాసనంలో ఆమె, తన కుమారుడైన గౌతమీపుత్ర శాతకర్ణిని 'వినివర్తిత ఏచాతుర్వర్ణ సాంకస్య' అని వర్ణించడం వల్ల ఆ రాజు 'వర్ణ వ్యవస్థ'కు అధిక ప్రాధాన్యమిచ్చి... వైదిక ధర్మాన్ని పునరుద్ధరించి పోషించాడని పూర్వ చరిత్రకారులు సిద్ధాంతీకరించారని కొందరు చరిత్రకారుల భావన. అయితే ఈ విషయంలో మరికొంత మంది చరిత్రకారుల భావన ప్రకారం శాతవాహనులు బ్రాహ్మణ కులానికి చెందినవారని తమ శాసనాల్లో చెప్పుకోలేదు. బాలశ్రీ తన కుమారుని 'ఏక బ్రాహ్మణుడని' చెప్పడంలో భావం, అతనొక్కడే (జన్మతః కాకుండా) 'బ్రాహ్మణుడు'గా పిలువదగినవాడని, అతడు జన్మతః బ్రాహ్మణుడైతే, ఆమె అటువంటి అతిశయోక్తి ఉపయోగించేది కాదని కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. గౌతమీపుత్ర శాతకర్ణి ఆనాటి శ్రామిక విధానాల్ని, వృత్తిపని వారిని, శ్రేణులను ప్రోత్సహించడానికి గట్టి కృషి చేశాడనే అర్థంలో 'ఏక బ్రాహ్మణుడు'గా పేర్కొనడం జరిగిందని కొందరి వాదన. వృత్తిని బట్టి కులాలు, ఉపకులాలు ఏర్పడ్డాయి. వర్ణ వ్యవస్థ కట్టుదిట్టంగా ఉన్నప్పటికీ వృత్తిమార్పిడి కనిపిస్తుంది. బ్రాహ్మణులు, వైశ్యులు, క్షత్రియులు వర్తక వృత్తిని చేపట్టినట్లు తెలుస్తోంది.

కుటుంబ వ్యవస్థ

నాడు ఉమ్మడి కుటుంబాలుండేవి. కుటుంబానికి తండ్రి పెద్ద, సంఘంలో స్త్రీలకు ఉన్నత స్థితి, గౌరవ మర్యాదలుండేవి. రాజ కుటుంబాల్లో కాక, సాధారణ కుటుంబాల్లోనూ పురుషులు నాయకత్వ బాధ్యతలు నిర్వహించినా, స్త్రీలకు సంఘంలో సముచిత స్థానముండేది. బౌద్ధాలయాలను గృహపతులు కుటుంబంతో సహా సందర్శించి, దానధర్మాలు చేయడం... శాసనాల్లో వారి పేర్లను ప్రస్తావించడం గమనించదగ్గ అంశం. శాతవాహన రాణివాస స్త్రీలు - దేవి నాగనిక, గౌతమీ బాలశ్రీ వేయించిన శాసనాలే ఇందుకు నిదర్శనం. శాతవాహన రాజులు మాతపూర్వకమైన పేర్లు ఆపాదించుచుకున్నారు. ఉదాహరణకు గౌతమీపుత్ర శాతకర్ణి, వాసిష్ఠిపుత్ర పులోమావి. ఈ పేర్లు తల్లులంటే వారికున్న భక్తిభావాలు తెలియజేస్తున్నాయి. నానాఘాట్ శాసనంలో 'నాగనిక'... తన భర్త శాతకర్ణి నిర్వహించిన అనేక వైదిక క్రతువులకు తాను ఆధ్వర్యం వహించినట్లు వివరించింది. స్త్రీలకు ఆస్తి హక్కులున్నాయి. శాతవాహనుల కాలంలో ఉద్యోగం చేసుకొనే స్త్రీలకు మహా సేనాపతిని, మహారథిని, మహాభోజకి అనే పేర్లున్నాయి. ప్రజల వృత్తి వ్యవసాయం. శాతవాహన స్త్రీ-పురుషులు కంఠాభరణాలు, హారాలు, కంకణాలు, కర్ణాభరణాలు ఎక్కువగా ధరించేవారని ఆనాటి బౌద్ధ శిల్పాల ద్వారా తెలుస్తోంది. శాతవాహనుల రాజభాష ప్రాకృతం. శాసనాలు, నాణేలపై ఇదే భాషను వాడారు. ఈ కాలంలో 'బ్రహ్మీ లిపి' అభివృద్ధి చెందింది. గృహాల్లో జాడీలు, కుర్చీలు, బెంచీలు వంటి సామగ్రిని వినియోగించేవారు. నగరాలను ఎత్తయిన ప్రాకారాలతో నిర్మించారు. ప్రవేశ ద్వారాలను ఇటుకలు, సున్నంతో నిర్మించి, తోరణాలతో అలంకరించేవారు. సాంచీ తోరణాలు ఇందుకు నిదర్శనం. స్త్రీ, పురుషుల దుస్తుల అలంకరణ ఒకే రకంగా ఉండేది. స్త్రీలు దుస్తులను సగం ధరించినట్లుగా కనిపిస్తారు. జూదం, నాట్యం, సంగీతం ఆనాటి ప్రజల వినోదాలు. ప్రజలు విలాసవంతమైన జీవితాన్ని గడిపినట్లు అమరావతి శిల్పాల ద్వారా తెలుస్తోంది.

ఆర్థిక పరిస్థితులు

శాతవాహన యుగంలో దక్షిణాపథం సిరిసంపదలతో విరాజిల్లింది. ప్రజల ముఖ్యవృత్తి వ్యవసాయంతోపాటు పశుపోషణ, వర్తక వాణిజ్యం వంటివి స్వేచ్ఛా-స్వయం పరిపాలనా అధికారాల ద్వారా అభివృద్ధి చెందాయి. వివిధ వృత్తి, శ్రామిక, వర్తక వర్గాలకు చెందినవారు ఆనాటి సాంఘికా చారాలకు అనుగుణంగా 'శ్రేణులుగా' ఏర్పడి, తమ ఆర్థిక జీవన అవసరాలను తీర్చుకునేవారు. గృహపతులతో కూడిన 'నిగమ సభలు' పట్టణ లేదా గ్రామ పరిపాలన నిర్వహించేవి. గృహపతి 'గ్రామణి'గా గ్రామంలో ఆధిపత్యం చలాయించేవారు. 'గ్రామ కూటం, రాష్ట్ర కూటం' వంటి పదాలు తరచుగా శాసనాల్లో కనిపిస్తాయి. వ్యవసాయ రంగంలో గోదానాలు, భూములు, గ్రామాలు ప్రధానపాత్ర వహించాయి. పంట ఉత్పత్తిలో 1/6వ వంతు పన్ను రూపంలో రాజ్యానికొచ్చేది. వాణిజ్య పంటల్లో పత్తిపంట ముఖ్యమైందని.. నేత పరిశ్రమకు తూర్పు తీరం కేంద్రమని పెరిప్లస్, టాలమీల రచనలు చెబుతున్నాయి. పొలాల్లో నీటి యంత్రాలను ఉపయోగించే వారు. ఆ కాలంలో వ్యవసాయంతో పాటు వివిధ వృత్తులు అభివృద్ధి చెందాయి. ధమనికులు (ధాన్య వ్యాపారులు), కోలికులు (సాలెవారు), తిల పిసక (గానుగవారు), కులరికలు (కుమ్మర్లు), ఒడయంత్రికలు (యంత్రాలు చేసేవారు), వసకరులు (మేదరివారు), కసకరులు (ఇత్తడి పని చేసేవారు) మొదలైన వృత్తులున్నట్లు నాసిక్-జునార్ శాసనాలు పేర్కొన్నాయి. బౌద్ధ విహారాలకు, మహాచైత్య నిర్మాణాలకు, వివిధ వృత్తులు, పరిశ్రమలకు చెందిన వారు, వర్తకులు విరివిగా దానధర్మాలు చేసేవారు. అమరావతి, నాగార్జున కొండ శాసనాల్లో 'నిగమ', 'గోఠీ' అనే పదాలు కనిపిస్తాయి. ఇవి స్వయంపాలక వృత్తి సంఘాలు. ప్రతి వృత్తి వారు సంఘాలుగా ఏర్పడ్డారు. వీటిని శ్రేణులు అంటారు. శ్రేణికి అధ్యక్షుడుని 'శ్రేష్ఠి' అని, ఆ సంఘాలు ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లను 'శ్రేణి ధర్మమ'ని పిలిచేవారు. ఉత్పత్తి, వస్తువుల రూపకల్పనలో శ్రేణులది ప్రధానపాత్ర. ఇవి బ్యాంకులుగానూ పనిచేశాయి. నగదుపై 12 శాతం వరకు వడ్డీని అందించాయి. 'కార్షాపణులు' (వెండి రూపాయలు) నాణేలుగా చలామణయ్యేవి.

విస్తృతంగా దేశీయ వ్యాపారం

ఈ యుగంలో దేశీయ, విదేశీ వ్యాపారం బాగా సాగింది. పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలు సంపన్నులని పెరిప్లస్ గ్రంథం పేర్కొంటుంది. పశ్చిమ దక్కను ప్రాంతంలో పైథాన్, తగర, జునార్, నాసిక్, వైజయంతీ ప్రధాన వర్తక కేంద్రాలుగా పేరొందాయి. 'ధాన్యకటకం, వినుకొండ, కూడూర(గూడూరు), విజయపురి' మొదలైనవి దక్కను తూర్పుతీర ప్రాంతంలో ముఖ్య వర్తక కేంద్రాలు. పశ్చిమ-తూర్పు ప్రాంత పట్టణాలను కలుపుతూ రహదార్లుండేవి. పడవలు, ఎడ్లబళ్లు ఆనాటి ప్రయాణ సాధనాలు. శాతవాహన రాజుల కాలంలో నౌకా చిహ్నాలున్న అనేక నాణేలు లభించాయి. విదేశీ వాణిజ్యంలో వారు చూపిన ఆసక్తికివే నిదర్శనాలు. దక్కను ప్రాంత పశ్చిమ తీరంలో బారుకచ్ఛ, సోపార, కళ్యాణ్ సుప్రసిద్ధ రేవు పట్టణాలు. టాలమీ ప్రకారం 'కంటకోశైల (ఘంటసాల), కొడ్డోరియో (గూడూరు) (కోడూరు), మైసోలియో (మచిలీపట్నం)' తూర్పు తీరంలో ముఖ్య రేవు పట్టణాలు. ఎగుమతుల్లో దంతాలు, రత్నాలు, మిరియాలు, నేతబట్టలు, పట్టుబట్టలు.. దిగుమతుల్లో బంగారం, వెండి, రాగి, గాజు వస్తువులు, పరిమళ ద్రవ్యాలు ప్రధానమైనవి. విజయవాడ, వినుకొండ, నెల్లూరు, అత్తిరాల (కడప జిల్లా) ప్రాంతాల్లో రోమన్‌కు చెందిన బంగారు నాణేలు లభ్యమయ్యాయి. భారతదేశం నుంచి ప్రధానంగా సుగంధ ద్రవ్యాలు, సన్నని పట్టువస్త్రాలు, రవసెల్లాలు రోమ్‌కు ఎగుమతి అయ్యేవి. భారతీయ వర్తకులు ఆగ్నేయాసియా దేశాల్లో (బర్మా, సయాం, అన్నాం) వర్తక వ్యాపారాలు సాగించేవారు. వ్యాపార లావాదేవీలు బార్టరు పద్ధతి, చిన్న నాణేల ద్వారా జరిగేవి. వెండి, రాగి, తగరం వంటి లోహాలతో నాణేలు ముద్రించారు. క్షాత్రప రాజైన నహపాణుడు వెండి నాణేల్ని (కార్షాపణులు) ముద్రించారు. వీటిపైనే గౌతమీపుత్ర శాతకర్ణి తనపేరును తిరిగి ముద్రించాడు. 'కార్షాపణులు' అంటే 'వెండి నాణేలు, 'సువర్ణాలు' అంటే బంగారు నాణేలు. శాతవాహనుల కాలంలో స్త్రీ, పురుషులు బంగారు నాణేలు విరివిగా ధరించేవారు. అమరావతి, అజంతా చిత్రాలే ఇందుకు నిదర్శనం. కొల్లూరు గనులు (కోలారు) 'హట్టి', మస్కి, రాయచూర్ ప్రాంతాల్లో బంగారు గనులు కనిపించాయి. మస్కి ప్రాంతం బంగారం గనులకు ప్రసిద్ధి. అశోకుని పేరున్న శిలాశాసనం మస్కిలో లభించింది. భారతీయ వస్తువులకు రోమన్‌లో ఎంతో గిరాకీ ఉండేదని, అవి వందరెట్లు అధికంగా అమ్ముడయ్యేవని ప్లినీ అనే చరిత్రకారుడు పేర్కొన్నాడు. ఆంధ్రులు ఆగ్నేయాసియా దేశాలతో కూడా ఆర్థిక లావాదేవీలు నిర్వహించారు. తూర్పు ఆసియా దేశాల్లో ఆంధ్రుల పేర్లను అక్కడి నగరాలకు పెట్టుకున్నారు. ఇందుకు త్రిలింగ (అరకాన్‌కి రాజధాని), అమరావతి (అన్నాంకి) కాకుల (సయాం గల్ఫ్‌కి) నిదర్శనం.

శాతవాహనులు.. వంశ చరిత్ర

భారతదేశాన్ని రాజకీయంగా సమైక్యంచేసి పాలించిన తొలి పాలకులు మౌర్యులు. అయితే ఆంధ్రదేశ చరిత్రలో యావదాంధ్ర దేశాన్ని తొలిసారిగా సమైక్యం చేసి పాలించింది శాతవాహనులు. సుమారు నాలుగున్నర శతాబ్దాలు వారందించిన సుస్థిర పాలన వల్ల ఆంధ్రదేశంతో పాటు దక్షిణాపథం ఆర్థిక, మత, సాంస్కృతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించింది.

శాతవాహనులు

శాతవాహనుల చరిత్రకు సంబంధించిన పురావస్తు ఆధారాల్లో ముఖ్యమైనవి శాసనాలు. అశోకుని 2, 13వ బృహత్ శిలాశాసనాలు, శాతవాహన రాణులు వేయించిన నానాఘాట్, నాసిక్, ఖారవేలుని హాథిగుంఫా, గుంటుపల్లి , రుద్రదమనుడి జునాఘడ్ వంటి శాసనాల ద్వారా ఆంధ్ర శాతవాహనుల గురించి తెలుసుకోవచ్చు.

కరీంనగర్ జిల్లా కోటిలింగాల ప్రాంతంలో శ్రీముఖుని నాణేలు, ఉజ్జయిని చిహ్నం ఉన్న మొదటి శాతకర్ణి అశ్వమేధ నాణెం, గౌతమీపుత్ర శాతకర్ణి జోగల్ తంబి నాణేల ద్వారా కూడా వీరి చరిత్ర తెలుస్తోంది. ఈ కాలంనాటి రోమన్ నాణేలు ఆంధ్రదేశమంతా లభించాయి.

మెగస్తనీస్ గ్రంథం ఇండికాలో ఆంధ్రులకు 30 నగరాలు, లక్ష కాల్బలం, రెండు వేల అశ్వదళం, వేయి గజదళం ఉన్నట్లు ప్రస్తావించాడు. పురాణాలు, జాతక కథలు, హాలుని గాథాసప్తశతి, సోమదేవ సూరి కథాసరిత్సాగరం మొదలైన గ్రంథాలు శాతవాహనుల వంశ చరిత్రను తెలిపే ఇతర లిఖిత ఆధారాలు. మొదటి శాతకర్ణి చేసిన అనేక వైదిక క్రతువులు, గౌతమీపుత్ర శాతకర్ణికి ఉన్న బిరుదుల వల్ల వీరు బ్రాహ్మణులని కొందరు వాదిస్తే, స్థానిక జాతులతో వీరి వైవాహిక సంబంధాల వల్ల వారు అనార్యులని ఇంకొందరి వాదన.

శాతవాహనుల జాతికి సంబంధించి ఆంధ్రులా? ఆంధ్రేతరులా? అనే విషయంలో బిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్.జి. భండార్కర్, వి.ఎ. స్మిత్, బర్జెస్, రాప్సన్‌లు వీరు ఆంధ్రులే అని అభిప్రాయపడ్డారు.

శాతవాహనుల జన్మభూమి పండితుల ప్రకారం బళ్లారి అని సుక్తంకర్ అభిప్రాయపడితే, విదర్భ అని మిరాషీ పేర్కొన్నాడు. కానీ ఎక్కువ మందిలో వీరిది ఆంధ్ర ప్రాంతమనే అభిప్రాయం ఉంది.

శ్రీముఖుడు

శాతవాహనుల్లో మొదటివాడు శ్రీముఖుడు. మహారథుల రాకుమారి నాగనికను తన కుమారుడు మొదటి శాతకర్ణికిచ్చి వివాహం చేశాడు. దాంతో తన రాజ్యానికి మహారథుల మద్దతును కూడగట్టుకున్నాడు. అతడు జైన మతాభిమాని. కరీంనగర్ జిల్లా మునులగుట్ట వద్ద జైన వసతి గృహం కట్టించాడు.

కృష్ణుడు

శ్రీముఖుని తదనంతరం రాజ్యానికొచ్చాడు. అశోకుని ధమ్మ సిద్ధాంతంతో ప్రభావం చెంది మహామంత్రులను నియమించాడు.

మొదటి శాతకర్ణి

ఇతని భార్య నాగనిక వేయించిన నానాఘాట్ శాసనంలో శాతకర్ణికి ఉన్న అనేక బిరుదులు పేర్కొన్నారు. అవి 'వీరశూర అప్రతిహతి చక్ర, దక్షిణాపథపతి, మల్లకర్ణి' మొదలైనవి. రెండుసార్లు అశ్వమేధయాగం చేశాడు. ఉజ్జయిని చిహ్నం కలిగిన నాణెం ముద్రించాడు. పుష్యమిత్ర శుంగుడు (మౌర్యానంతర మగధ రాజు), ఖారవేలుడు (కళింగ చేది వంశ రాజు) మొదటి శాతకర్ణి సమకాలికులు. అతని కాలం నుంచే రాజకుటుంబం వైదిక మతాన్ని అవలంబించడం ప్రారంభమైంది.

రెండో శాతకర్ణి

శాతవాహనుల్లో అత్యధిక కాలం పరిపాలించిన రాజు రెండో శాతకర్ణి. సాంచి స్తూప శాసనంలో అతని ప్రస్తావన ఉంది.

కుంతల శాతకర్ణి

అంతవరకు ఉన్న ప్రాకృత భాషను తొలగించి దాని స్థానంలో సంస్కృతాన్ని కుంతల శాతకర్ణి రాజభాషగా చేశాడు. అతని ఆస్థాన కవులు కాతంత్ర వ్యాకరణం రచించిన శర్వవర్మ, బృహత్కథ రచయిత గుణాఢ్యుడు.

మొదటి పులోమావి

ఈ రాజు కాలంలో జరిగిన ముఖ్య సంఘటన మగధను విదేశీ దండయాత్రల నుంచి రక్షించేందుకు అక్కడి కణ్వరాజు సుశర్మను వధించి దాన్ని ఆక్రమించుకోవడం. మగధలో అతని పాలన పదేళ్లు కొనసాగిందని 'గార్గిసంహిత' ద్వారా తెలుస్తుంది.

హాలుడు

కవిరాజుల కోవకు చెందిన శాతవాహనరాజు హాలుడు. అతని బిరుదు 'కవి వత్సలుడు'. అతడు రచించిన 'గాథాసప్తశతి'(700 కథలు) నాటి సమకాలీన పరిస్థితులు తెలుసుకొనేందుకు అత్యంత ఉపయుక్తమైంది. ఇందులో అనేక తెలుగు పదాలు కూడా ఉన్నాయి. హాలుని కాలంలోని మరొక గ్రంథం 'లీలావతి'.

గౌతమీపుత్ర శాతకర్ణి

శాతవాహనుల చరిత్రలో మొదటి పులోమావి నుంచి గౌతమీపుత్ర శాతకర్ణి వరకు అంధయుగంగా చరిత్రకారులు పేర్కొంటారు. ఈ మధ్య కాలంలో రాజులు చెప్పుకోదగ్గ రాజకీయ విజయాలేవీ సాధించ లేదు. గౌతమీపుత్ర శాతకర్ణితోనే శాతవాహన సామ్రాజ్యం తిరిగి వెలు గులోకి వచ్చింది. శాతవాహన రాజులందరిలోకి గొప్పవాడు. అతని కాలంనాటికి కుషాణుల ప్రాబల్యం పెరిగి శక పహ్లవుల ఆధిపత్యం తగ్గింది. దీన్ని సదవకాశంగా తీసుకొని గౌతమీపుత్ర శాతకర్ణి తన పూర్వపు రాజులు కోల్పోయిన రాజ్యాలన్నింటిని పునరాక్రమించాడు. ఈ పునరాక్రమణ క్రమంలోనే క్షహరాట వంశ శకరాజు నహపాణుని వధించి అతని నాణేలను తన పేరుతో పునర్ముద్రించాడు. ఈ నాణేలు జోగల్ తంబి అనే ప్రాంతం వద్ద లభించాయి. నహపాణున్ని గ్రీకు గ్రంథాల్లో మొంబారస్ అనే పేరుతో ప్రస్తావించారు. గౌతమీపుత్ర శాతకర్ణికున్న అనేక బిరుదుల్లో ముఖ్యమైనవి బెనాకట స్వామి, త్రిసముద్రలోయ పీతవాహన, ఏకబ్రాహ్మణ, ఆగమనిలయ, రాజార ణో మొదలైనవి.

వాసిష్ఠీపుత్ర రెండో పులోమావి

తన తమ్ముడు వాసిష్ఠీపుత్ర శివశ్రీ శాతకర్ణితో వారసత్వ తగాదాలు జరిగాయి. అతని కాలంలోని మరో ముఖ్య సంఘటన రాజధానిని పైఠాన్(ప్రతిష్ఠానపురం)నుంచి ధాన్యకటకానికి మార్చడం. రెండో పులోమావికి చెందిన శాసనాలు, నాణేలు ఆంధ్ర ప్రాంతంలో విరివిగా లభించాయి. బిరుదు 'దక్షిణాపథేశ్వరుడు'. రుద్రదాముడి గిర్నార శాసనం ప్రకారం రుద్రదాముడు చేతిలో రెండుసార్లు ఓడి బంధుత్వా న్ని వదులుకుంది కూడా వాసిష్ఠీపుత్ర రెండో పులోమావే.

వాసిష్ఠీ పుత్ర శివశ్రీ శాతకర్ణి

రుద్రదాముని కుమార్తె రుద్రభట్టారికను వివాహమాడి 'క్షాత్రప' బిరుదుతో తన మామ జయించిన శాతవాహన పశ్చిమ ప్రాంతాలను పాలించడం అతని కాలంలోని ముఖ్య సంఘటన.

యజ్ఞశ్రీ

ఇతని బిరుదు త్రిసముద్రాధీశ్వరుడు. యజ్ఞశ్రీ రెండు, మూడు తెరచా పలు కలిగిన ఓడ నాణేలు జారీ చేయడం వల్ల అతని కాలంలో విదేశీ వ్యాపారం ఉచ్ఛదశలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇతడు మహాయాన బౌద్ధ పండితుడు ఆచార్య నాగార్జునుడిని ఆదరించి, నాగార్జున కొండపై బౌద్ధ విహారాన్ని కట్టించడంతో పాటు, శ్రీ పర్వత స్థూపాన్ని నిర్మిం చాడు. నాగార్జునుడు తన ఉత్కృష్ట గ్రంథం 'సుహృల్లేఖ'ను యజ్ఞశ్రీకి అంకితమిచ్చాడు.

మూడో పులోమావి

శాతవాహన వంశంలో చిట్టచివరి రాజు మూడో పులోమావి. మేకదోని శాసనం అతను వేయించిందే. ఈ కాలంలో సామంతులు తిరుగు బాటు చేశారు.

వృత్తులు

వ్రత్యస్తోమా క్రతువు ద్వారా అనార్యులను ఆర్యులుగా మార్చే అవకాశ ముండేది. వర్ణాశ్రమ ధర్మ రక్షణకు రాజులు పూనుకున్న ఉల్లంఘనలు అనేకం. ముఖ్యంగా వృత్తుల విషయంలో ఉల్లంఘనలెక్కువ. ఉదా: కన్హేరి శాసనం గజసేనుడనే క్షత్రియుడు వ్యాపార వృత్తి చేపట్టినట్లుగా తెలిపితే.. బ్రాహ్మణ జాతకం అనుచిత వృత్తులైన వ్యవసాయం, వడ్రంగి, వ్యాపారం వంటివాటిలో ఉన్న పదిమంది బ్రాహ్మణులను పేర్కొంటుంది. ఆ కాలంలోని ప్రముఖ వృత్తులు – హాలికులు (వ్యవ సాయం), గధికులు (మందుల తయారీ), వర్ధకులు (వడ్రంగులు), కొలకులు (నేత), తిలపిసక (గానుగ వృత్తి) మొదలైనవి. ఒకే కుటుం బంలో వివిధ వృత్తులున్నట్లు అమరావతి శాసనంలోని దిమికుడు అనే చర్మకారుడి వృత్తాంతం వల్ల తెలుస్తుంది. నాటి కాలంలో సతీ ఆచారం ఉన్నట్లు నాగార్జునకొండలో మంటల మధ్య ఒక నిచ్చెనకు చేరబడి నిల్చున్న స్త్రీ శిల్పం ద్వారా, స్ట్రాబో అనే గ్రీకు రచయిత రచనల ద్వారా తెలుస్తుంది.

వ్యవసాయం

ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయం. పంటల్లో 1/6వ వంతును పన్నుగా విధించారు. రాజకంఖేట అంటే రాజు సొంత భూములు. ఇవి మొఘలుల కాలం నాటి ఖలీసా భూములవంటివి. వాత్సాయనుడు అనేక వృత్తులను పేర్కొన్నాడు. ఈ వృత్తులన్నీ సంఘాలుగా, శ్రేణు లుగా ఏర్పడ్డాయి. వీటి నుంచే తర్వాత కాలం నాటి కులసంఘాలు ఏర్పాటయ్యాయి. కరుకర అనేది ఆ కాలం నాటి వృత్తిపన్ను. గూడూ రు సన్నని వస్త్రాలు, వినుకొండ లోహ పరిశ్రమ, పల్నాడు వజ్రాలకు ప్రసిద్ధి. పెరిప్లస్ గ్రంథం ప్రకారం నాటి ప్రధాన ఎగుమతులు– ద్రాక్షరసం, సన్నని వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, మిరియాలు, రత్నా లు మొదలైనవి. శ్రేణులు బ్యాంకులుగా వ్యవహరించేవి.

అందుకే నహపాణుని అల్లుడు వృషభదత్తుడు గోవర్ధనాహారలోని కోలిక శ్రేణి వద్ద రెండు వేల కర్షపణులు నిల్వ ఉంచి దాని వడ్డీతో నాసిక్ బిక్షువులకు వస్త్రాలు సరఫరా అయ్యే ఏర్పాటు చేశాడు. సార్థావాహులు అనే వ్యాపారులు విదేశీ లేదా దూర వ్యాపారం చేసేవారు. వారి నాణే లపై చైత్యం, విల్లు, ఏనుగు, సింహం, గుర్రం మొదలైన చిహ్నాలు ము ద్రించారు.

ఆధ్యాత్మికత

ఆ కాలం నాటి రాజులు వైదిక మత పునరుద్ధరణకు పూనుకున్నప్పటికీ రాణులు, సామాన్యుల ఆదరణతో బౌద్ధ మతం ప్రాచుర్యం పొందిం ది. నానాఘాట్ శాసనంలో ఇంద్ర, సంకర్షణ, వాసుదేవ, చంద్ర, సూర్యదేవతా ప్రార్థనలు ప్రస్తావించారు. గాథాసప్తశతిలో సరస్వతి స్తోత్రాలున్నాయి. ద్విజేతరుల కోసం పురాణ గాథలు సృష్టించారు. ఈ

కాలా నికి చెందిన గుడిమల్లం ప్రధాన శైవ క్షేత్రం. అక్కడి శివలింగం చాలా ప్రశస్తమైంది. ద్రాక్షరామం నాటి ప్రముఖ పాశుపతి మఠం.

నాసిక్ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణిని రామకేశవులతో పోల్చింది. ''కాలకసూరి ప్రబంధం'' రాసిన కాలకాచార్యుడు శ్రీముఖుని కాలం లోని ప్రముఖ జైనాచార్యుడు. శాతవాహన సమకాలికుడైన ఖారవేలుడు కుమారగిరిపై జైన సంగీతిని జరిపించి దిగంబర, శ్వేతాంబరుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు మాసనాచార్యులను జైన సన్యాసిని నియమించాడు.

ఆంధ్రప్రదేశ్ చరిత్ర, శాతవాహనుల యుగం

శాతవాహనులు సుమారు 450 సంవత్సరాలు రాజ్యపాలన చేశారు. విదేశీయులకు శకుల; పహ్లవుల, యవనుల విజృంభణను అరికట్టి, దక్షిణ దేశంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ప్రగతిని సాధించారు. మౌర్యులకు సామంతులుగా ఉన్న వీరు అశోకుడి మరణానంతరం స్వతంత్ర రాజ్యస్థాపన చేశారు. శాతవాహన చరిత్రకు అనేక చారిత్రక ఆధారాలున్నా వారి జన్మస్థలం, కాలం, రాజధాని మొదలైన విషయాలపై చరిత్రకారుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.

ఆంధ్రులు, శాతవాహనులు ఒకరేనా? అనే విషయంలో అభిప్రాయభేదాలున్నాయి. శాతవాహనుల శాసనాల్లో ''ఆంధ్ర'' శబ్దం, పురాణాల్లో ''శాతవాహన'' శబ్దం లేకపోవడం వల్ల ఆంధ్రులు, శాతవాహనులు వేర్వేరు వంశాలవారనే అభిప్రాయానికి కారణమైంది. కానీ మత్స్య పురాణంలో ఆంధ్ర శాతవాహన రాజైన శ్రీముఖుడు ''ఆంధ్ర జాతీయుడని'' పేర్కొన్నారు. అందువల్ల ''శాతవాహన'' అనేది 'వంశ నామమని', 'ఆంధ్ర' అనేది జాతి నామమని చెప్పవచ్చు.

వివిధ అభిప్రాయాలు

కొన్ని శాతవాహనుల శాసనాలు బళ్ళారి ప్రాంతంలో దొరకడం వల్ల బళ్ళారి ప్రాంతం (కర్ణాటకం) ఆంధ్ర శాతవాహనుల జన్మభూమి అని వి.ఎస్. సుక్తాంకర్ అభిప్రాయం. అయితే ఈ శాసనాలు చివరి శాతవాహన పాలకులవి కావడం వల్ల ఈ వాదనకు అంత బలం చేకూరలేదు. కళింగ చక్రవర్తి కారవేలుని హత్తిగుంప శాసనం ఆధారంగా మిరాసి పండితుడు విదర్భ, ఆంధ్ర శాతవాహనుల జన్మస్థల మని చెప్పాడు. పి.టి. శ్రీనివాసయ్యంగార్, జోగెల్కర్ మొదలైన వారు శాతవాహనులు మహారాష్ట్రులని అభిప్రాయపడ్డారు.

ఆంధ్రదేశమే శాతవాహనుల జన్మస్థలం

రాప్సన్, స్మిత్, బండార్కర్, రాయ్ చౌదురి మొదలైన చరిత్రకారుల ప్రకారం శాత వాహనులు ఆంధ్ర దేశంలోని కృష్ణా, గోదావరి అంతర్వేది జన్మవాసులు. లీలావతి కావ్యంలో శాతవాహన రాజైన హలుడు గోదావరి ప్రాంత వాసుడని తెలిపారు. శాతవాహన నాణేలను పరిశీలించిన వాసుదేవ పరబ్రహ్మ శాస్త్రి, వీరు తెలంగాణాలోని కోటిలింగాల, ధూళికట్ట, పెద్ద బంకూరు(కరీంనగర్ జిల్లా), కొండాపూర్ ప్రాంతాల నుంచి వచ్చారని అభిప్రాయపడ్డారు. మచిలీపట్టణానికి సమీపాన శ్రీకాకుళం వాసులని, ఆ తర్వాత రాజధానిని ధాన్య కటకానికి, దక్కన్‌లోని ప్రతిష్టానపురానికి మార్చారని డాక్టర్ జె. బర్జెస్ తెలిపాడు. అశోకుడి మరణానంతరం వీరు క్రమక్రమంగా విజృంభించి తమ ప్రాబల్యాన్ని, కర్ణాటకం, మహారాష్ట్రం, విదర్భ ప్రాంతాలకు విస్తరించారు.

కాలం

నాసిక్ శాసనాలు, మౌర్యుల చరిత్ర, పురాణాల్లో లభించిన సమాచారం ప్రకారం శాతవాహన వంశంలో క్రీ.పూ. 230 నుంచి క్రీ.శ. 225 వరకు దాదాపు 30 మంది పాలకులు, 450 సంవత్సరాలు రాజ్యపాలన చేశారు.

రాజకీయ చరిత్ర

కతాసరిత్సాగరం ప్రకారం శాతవాహనుడనే రాజు ఈ వంశ మూలపురుషుడు. శ్రీముకుడు లేదా శ్రీముఖుడు నిజమైన ఆంధ్ర రాజ్య స్థాపకుడు. శ్రీముఖుడు హత్యకు గురయ్యాడని జైన సాహిత్యం చెబుతుంది. తదుపరి కృష్ణుని పాలనలో పశ్చిమ దిశవైపు రాజ్యాన్ని విస్తరించారు. నాసిక్ సమీపంలోని ''కన్హేరి'' గుహలోని శిల్పాలు ఆయన కాలంలోనివే. మూడో రాజు మొదటి శాతకర్ణి ఔన్నత్యాన్ని రాణి నాగనిక, నానాఘట్ శాసనంలో తెలియజేస్తుంది. ఇతను అశ్వమేధ, రాజసూయ యాగాలను చేశాడని, 'అప్రతిహత చక్రవర్తి', 'దక్షిణ పథపతి' బిరుదులున్నాయని శాసనం చెబుతుంది. 17వ రాజైన హలుడు ''గాథాసప్తశతి''ని సంకలనం చేశాడు. 23వ రాజైన గౌతమీపుత్ర శాతకర్ణి గొప్పతనాన్ని, అతని తల్లి తాను వేయించిన 'నాసిక్' శాసనంలో చెబుతూ.. ''గొప్ప యుద్ధ వీరుడని, శాంతికాముకుడని, ఇతనికి 'త్రిసముద్రతోయ పితావాహన', క్షత్రియ ధర్పమాన మర్థన, 'ఏక బ్రాహ్మణ', 'ఆగమ నిలయ' బిరుదాంకితుడని రాశారు. కడపటి శాతవాహన చక్రవర్తుల్లో గొప్పవాడు యజ్ఞశ్రీ శాతకర్ణి. బాణుడు ఇతన్ని ''త్రిసముద్రాధిపతి'' అని కీర్తించాడు. ఆచార్య నాగార్జుని కోసం నాగార్జున కొండలో స్థూపాన్ని, విహారాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. కతా సరిత్సాగరం ప్రకారం ఆచార్య నాగార్జునుడు శాతవాహన యువరాజు చేతిలో హతుడయ్యాడని, రాజ్యం అల్లకల్లోలానికి గురైందని చరిత్ర చెబుతుంది. కొన్నాళ్ళకే శాతవాహన చివరి పాలకుడు మూడో పులోమావిని ఇక్ష్వాక రాజు శ్రీశాంతమలుడు పారదోలి తన వంశపాలన ప్రారంభించాడని తెలుస్తుంది.

ప్రశ్నలు ఈ విధంగా రావొచ్చు

1. ఆంధ్రుల ప్రసక్తి ఉన్న బ్రాహ్మణం?

ఎ) తైతరీయ బి) జైమినీయ
సి) ఐతరేయ డి) శతపత

2. కన్హేరీ గుహల్లో శిల్ప కళాఖండాలు ఈ శాతవాహన చక్రవర్తికి చెందినవి?
ఎ) శ్రీముఖుడు బి) మొదటి శాతకర్ణి
సి) హలుడు డి) కృష్ణుడు

3. మొదటి శాతకర్ణి మరణానంతరం అతని భార్య నాగనిక వేయించిన శాసనం?
ఎ) నాసిక్ బి) నానాఘట్
సి) హతిగుంప డి) ఐహోలు

4. శాతవాహనులు ఆదరించిన భాషలు?
ఎ) ప్రాకృతం బి) సంస్కృతం
సి) కన్నడం డి) పైవన్నీ

5. 'అప్రతిహత చక్రవర్తి', 'దక్షిణ పథపతి' బిరుదాంకితుడు?
ఎ) గౌతమీపుత్ర శాతకర్ణి బి) హల చక్రవర్తి
సి) మొదటి శాతకర్ణి డి) వశిష్టిపుత్ర పులోమావి

6. హల చక్రవర్తికి గల బిరుదు?
ఎ) కవి వత్సలుడు బి) కవిరాజు
సి) ఆగమ నిలయ డి) దక్షిణాధిపతి

7. శకరాజు రుద్రధాముని కుమార్తె రుద్రధమనికను వివాహం చేసుకొన్న శాతవాహన రాజు?
ఎ) కుంతల శాతకర్ణి బి) శివశ్రీ శాతకర్ణి
సి) మొదటి శాతకర్ణి డి) పులోమావి

8. కళింగరాజు ఖారవేలుడికి సమకాలికుడైన శాతవాహన రాజు?
ఎ) శ్రీముఖుడు బి) హలుడు
సి) యజ్ఞశ్రీ శాతకర్ణి డి) మొదటి శాతకర్ణి

9. మైదవోలు శాసనం ఏ పల్లవ రాజుకు చెందింది?
ఎ) శివస్కంద వర్మ బి) సింహవర్మ
సి) వీరకురుచ వర్మ డి) నరసింహ వర్మ

10. ఆంధ్ర దేశాన్ని ''ఆంధ్ర కరట్టం''గా పేర్కొన్న వాఙ్మయం ఏది?
ఎ) వేద వాఙ్మయం బి) బౌద్ధ వాఙ్మయం
సి) జైన వాఙ్మయం డి) ఏదీ కాదు

11. బౌద్ధ జాతక కథలు ఆంధ్ర పథాన్ని ఈ విధంగా సంబోధిస్తున్నాయి?
ఎ) మంజీరకం బి) అంధక పురం
సి) ఆంధ్రవని డి) ఆంధ్రఖండ్

12. గౌతమీపుత్ర శాతకర్ణి బిరుదులు?
ఎ) ఆగమ నిలయం బి) ఏక బ్రాహ్మణ
సి) త్రిసముద్రతోయ పితావాహన
డి) పైవన్నియూ

13. శాతవాహనుల కాలంలో నగర సభలున్నట్లు ఈ శాసనం ద్వారా తెలుస్తుంది?
ఎ) నాసిక్ బి) భట్టిప్రోలు
సి) నానాఘట్ డి) హతిగుంప

14. సామ్రాజ్య విస్తరణకు గుర్తుగా అశ్వమేధ, రాజసూయ యాగాలు చేసిన శాతవాహన చక్రవర్తి?
ఎ) కృష్ణుడు బి) హలుడు
సి) మొదటి శాతకర్ణి డి) కుంతల శాతకర్ణి

15. శాతవాహనుల కాలంలో శ్రేణులు అంటే?
ఎ) రాజ్య భాగాలు బి) పౌర సభలు
సి) వృత్తి సంఘాలు డి) సైనిక శ్రేణులు

16. మూడో పులోమావి మ్యకదోని శాసనం లభించిన ప్రాంతం?
ఎ) అమరావతి బి) బళ్ళారి
సి) ఘంటసాల డి) మైసోలియ

17. వాత్స్యాయన కామసూత్రాల్లో పేర్కొన్న శాతవాహన రాజు?
ఎ) శ్రీముఖుడు బి) హలుడు
సి) కుంతల శాతకర్ణి డి) యజ్ఞశ్రీ శాతకర్ణి

18. సోమదేవుడి కతాసరిత్సాంగరం శాతవాహన మూలపురుషుడిగా ఇతన్ని పేర్కొంటుంది?
ఎ) కృష్ణుడు బి) మొదటి పులోమావి
సి) శాతవాహనుడు డి) శ్రీముఖుడు

19. శాతవాహనుల వంశ వృక్షాన్ని తెలిపే పురాణం?
ఎ) విష్ణు బి) మత్స్య
సి) వాయు డి) గరుడ

20. ఆచార్య నాగార్జునుడు రచించిన గ్రంథాలు?
ఎ) ప్రజ్ఞాపారమిత
బి) మాధ్యమిక సూత్రాలు
సి) సుహృల్లేఖ డి) ఎ, బి, సి

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10
	C	D	B	D	C	A	B	B	A	B
	11	12	13	14	15	16	17	18	19	20
	B	D	B	C	C	B	C	C	B	D

శాతవాహనులు... మత పరిస్థితులు.. శిల్పం, వాస్తు కళ

శాతవాహనులకు పూర్వపు రాజులు, శాతవాహన వంశంలోని తొలితరం రాజులు భాగవత మతాన్ని (వైదిక మతం) స్వీకరించి నట్లు తెలుస్తోంది. దీనికి నిదర్శనం... 'సంరక్షణ వాసుదేవ దేవాయతనం' చుట్టూ నిర్మించిన ప్రాకారాన్ని 'ఘోసండి' శాసనం (క్రీ.పూ. 2వ శతాబ్దం) ప్రస్తావించడమే. దీంతోపాటు 'విదిశ' (మధ్యప్రదేశ్) ప్రాంతంలో 'హీలియోడోరస్' వేసిన 'స్తంభ శాసనం' (క్రీ.పూ. మొదటి శతాబ్దం) కూడా భాగవతం గురించి చెబుతోంది. విదేశీయులు కూడా భాగవత మతాన్ని స్వీకరించినట్లు ఈ రెండిటి ద్వారా తెలుస్తోంది. శాతవాహన యుగం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. దక్షిణాపథంలో వైదిక, జైన, బౌద్ధ మతాలు వ్యాప్తి చెందాయి. తొలితరం శాతవాహన రాజులు వైదిక మతస్థులు. ఆనాటి రాజు శాతకర్ణి అనేక వైదిక క్రతువులు నిర్వహించినట్లు నానాఘాట్ శాసనం తెలుపుతోంది. శాతకర్ణి, నాగనిక దంపతులు తమ కుమారుడికి 'వేదిశ్రీ' అని పేరు పెట్టారు. నాసిక్ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణిని ఏకబ్రాహ్మణ ఆగమ నిలయుడుగా పేర్కొంటోంది. ఆయన హయాంలో ముద్రించిన నాణేలపై భాగవత సంప్రదాయాన్ని సూచించే శంఖం, పద్మం చిహ్నాలు కనిపిస్తాయి. గౌతమీ బాలశ్రీ శాసనం.. గౌతమీపుత్ర శాతకర్ణిని 'వినిర్జిత చాతుర్వర్ణ సంకర' అని పేర్కొంటుంది. తెగలను, అలాగే గ్రామదేవతలు, చెట్లు-పుట్ల-సర్పాలను ఆరాధించడం, మాయా, మంత్రాలపై నమ్మకాలు వంటివి శాతవాహనుల కాలంలో ఉన్నాయి. కాలక్రమంలో వేదాలు, ఉపనిషత్తులు, జైన, బౌద్ధ మతాలు ప్రాచుర్యం పొందాయి. సంఘంలో చాతుర్వర్ణ వ్యవస్థను, పురుషార్థాలను పాటించేవారు. ఇంద్ర సంకర్షణ, వాసుదేవ, చంద్ర, సూర్య, యమ, వరుణ కుబేరులను పూజించేవారు. పశుపతి, గౌరి, రుద్ర, పార్వతి, లక్ష్మీనారాయణ ప్రాధాన్యతలను హాలుని 'గాథాసప్తశతి' వివరిస్తుంది. పుణ్యస్థలాల పర్యటన, బావులు, చెరువులు, చెట్లు నాటడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం ఆనాటి మతం ప్రధాన కర్తవ్యంగా ఉండేది. పశ్చిమ దక్కన్‌లో పితల్‌కోరా, కొల్హాపూర్.. తూర్పున ఘంటసాల, భట్టిప్రోలు ప్రాంతాల్లో స్థూపాలు, చైత్యాలు, విహారాలు విలసిల్లాయి. శాతవాహన తొలి రాజులు కన్హ (కృష్ణుడు) బౌద్ధ భిక్షువుల కోసం నాసిక్‌లో గుహాలయం నిర్మించాడు. గౌతమీ బాలశ్రీ కూడా బాదనీయ శాఖ బౌద్ధ భిక్షువులకు... రెండో పులోమావి... 'కార్లే'లో మహా సాంఘికులకు గుహదానం చేశారు. శాతవాహనుల సమకాలికుడు రుషభదత్తుడు, గోవర్ధనలో (త్రిరశ్మిహిల్) గుహ నిర్మించడంతోపాటు బౌద్ధ భిక్షువుల కోసం నాలుగువేల కార్షాపణులు (వెండి నాణేలు) దానమిచ్చాడు.

ఆచార్య నాగార్జునుడు రాసిన సంస్కృత గ్రంథాలు

- ప్రజ్ఞా పారమిత శాస్త్రం
- మూల మాధ్యమిక శాస్త్రం
- ద్వాదశ నికయ శాస్త్రం
- శూన్యసప్తతి
- సుహృల్లేఖ
- యోగాచార శాస్త్రం
- రతిశాస్త్రం
- రసరత్నాకరం

ఇవన్నీ ఇప్పుడు చైనా భాషలో లభిస్తున్నాయి. వీటిని సంస్కృతం నుంచి చైనా భాషలోకి అనువదించారు.

బౌద్ధానికి శతాబ్దాల ప్రాధాన్యం...

క్రీ.పూ. రెండో శతాబ్దం నుంచి క్రీ.శ. మూడో శతాబ్దం వరకు పశ్చిమ, తూర్పు దక్కను ప్రాంతాల్లో బౌద్ధమతం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. వృత్తి పనివాళ్లు, వర్తక శ్రేణులు, రాణివాసపు స్త్రీ, పురుషులు అనేక బౌద్ధ స్థూపాలకు, చైత్యగృహాలకు, విహారాలకు విరివిగా దానాలు చేశారు. దీనికి నిదర్శనంగా... నాసిక్, కార్లే, కన్హేరి, జునార్, కుడ, మహద్, కోల్, భాజా, బేడ్సా, అజంతా, అమరావతి, జగ్గయ్యపేట, భట్టిప్రోలు ప్రాంతాల్లో అనేక బౌద్ధ నిర్మాణాలు ఇప్పటికీ కనిపిస్తాయి. బౌద్ధమతంలోనే అనేక శాఖలు విస్తరించాయి. వీటిలో అంధకశాఖ (ఆంధ్రులు), బాదనీయ శాఖ (నాసిక్, కన్హేరి), మహాసాంఘికులు (కార్లే), ధమ్మమాత్తరీయలు (సోపార, జునార్), చైత్యకులు (అమరావతి), పూర్వ శైలీయులు, అపర శైలీయులు (నాగార్జునకొండ) అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఆంధ్రదేశం కూడా మహాయాన బౌద్ధ మత శాఖకు పట్టుకొమ్మగా నిలిచింది. మాధ్యమికవాది, మహాయాన మత ప్రచారకుడిగా పేరు గడించిన ఆచార్య నాగార్జునుడు ఈ కాలంవాడే. ఆయన రాసిన గ్రంథాల్లో కనిష్కుడు, వసుమిత్రుడు, అశ్వఘోషుడు తదితరులను ప్రస్తావించారు. దీని ఆధారంగా ఆయన క్రీ.శ. రెండో శతాబ్దానికి చెందినవాడని అంచనా. నాగార్జునుడు, యజ్ఞశ్రీ శాతకర్ణిల మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలతో 'సుహృల్లేఖ' గ్రంథం వచ్చింది. నాగార్జునుడు జీవిత చరమదశను 'శ్రీ పర్వతం' (నాగార్జునకొండ)పై గడిపినట్లు బౌద్ధ గ్రంథాలు పేర్కొంటున్నాయి. చైనా బౌద్ధగ్రంథాలు నాగార్జునుడిని వైద్యుడు, జ్యోతిష్కుడు, మాయాజాలకుడు, మాధ్యమిక తత్వ వేత్తగా చెబుతాయి. ఆయనకు 'ఇండియన్ ఐన్‌స్టీన్', 'రెండో తథాగతుడు', 'ఇండియన్ మార్టిన్ లూథర్' అనే బిరుదులున్నాయి.

శిల్పం-వాస్తు

ఈ కాలంలో భవన నిర్మాణానికి మట్టి, ఇటుకలు, వెదురు బొంగులు

వినియోగించేవారు. ఇటుకలు, రాళ్లతో పశ్చిమ, తూర్పు తీర ప్రాంతాల్లో రాతిగుహలు, చైత్యాలు, విహారాలు, స్థూపాలు నిర్మించారు. పైథాన్, మస్కి, కొండాపూర్, భట్టిప్రోలు, అమరావతి, జగ్గయ్యపేట ప్రాంతాల్లోనూ నిర్మాణాలు చేపట్టారు.

భట్టిప్రోలు

ఆంధ్ర బౌద్ధ క్షేత్రాల్లో అతి ప్రాచీనమైంది భట్టిప్రోలు. దీన్ని 'ప్రతిపాల పురం' అని కూడా అంటారు. క్రీ.పూ. మూడో శతాబ్దిలో నిగమసభ, సింహగోష్ఠల సహకారంతో ఈ ప్రాంతాన్ని 'కుబేరకుడు' పరిపాలించాడు. ఇక్కడ బుద్ధుడి ధాతువుల మీద మహాచైత్యం నిర్మితమైంది. 'బుద్ధ శరీరాని, నిక్షిప్తం బుద్ధ శరీరాని మహనీయుని స్మరణే' అనే శాసన వాక్యాలున్నాయి.

గుంటుపల్లి

భట్టిప్రోలుకు సమకాలీనమైంది. పశ్చిమ గోదావరి జిల్లా కామ వరపు కోట సమీపంలో ఉంది. ఇక్కడ కొండమీద చైత్యగృహం నిర్మించారు.

అమరావతి మహాచైత్యం (స్థూపం)

ఆంధ్రుల సాంస్కృతిక చరిత్రలో అమరావతిది ప్రత్యేక స్థానం. క్రీ.పూ. మూడో శతాబ్దంలో ఈ ప్రాంతాన్ని ధాన్యకటకం, ధరణి కోట, దీపాల దిన్నె అని పిలిచేవారు. అమరావతి శాతవాహనుల తూర్పుతీర రాజధానిగా ఉండేది. పశ్చిమతీర రాజధాని పైథాన్ నగరం. చైనా యాత్రికుడు హ్యూయాన్‌త్సాంగ్ ధాన్యకటకం విహారంలో 'అభిధమ్మ పీటకాన్ని' (గ్రంథం) అభ్యసించినట్లు రాసుకున్నాడు. బుద్ధుడు 'కాలచక్ర ప్రవచనం' చేసిందిక్కడే. దేశ శిల్పచరిత్రలో 'అమరావతి శిల్పరీతి' అనే సంప్రదాయం ఏర్పడింది. ఇది మలయా, జావా, సుమిత్రా, సింహళ దేశాలపైనా తనదైన ముద్ర వేసింది. అమరావతి మహాస్థూపంపై రూపొందించిన జాతక కథల (బుద్ధుని పూర్వజన్మ కథలు) శిల్పాలలో ఆనాటి సమకాలీన సాంఘిక, సాంస్కృతిక, ఆచారాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

జగ్గయ్యపేట

అమరావతికి 20 మైళ్ల ఎగువ పాలేరు, కృష్ణా నదుల సంగమ స్థలానికి సమీపంలో ప్రసిద్ధ బౌద్ధక్షేత్రంగా విలసిల్లిందిది. క్రీ.పూ. రెండో శతాబ్దంలో ఇక్కడ మహాచైత్యం (స్థూపం), విహారాలు నిర్మించారు. శిల్పాల అమరావతి శిల్పరీతిలో మలిచారు. స్త్రీ, పురుషుల చిత్రాలు అజంతా కుడ్య చిత్రాలను పోలి ఉంటాయి.

వేంగి

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆంధ్రుల మరో రాజధాని వేంగీపురం. హ్యూయాన్‌త్సాంగ్ 'వేంగీ'ని పింగ్.కి.లో అని పేర్కొన్నాడు. ఇక్కడ అచల అర్హతుడు ఇరవై సంఘారామాలు నిర్మించాడని ప్రతీతి. చంద వరం (ప్రకాశం జిల్లా) స్థూపం, బావికొండ స్థూపం (విశాఖపట్నం జిల్లా), శాలిహుండం (శ్రీకాకుళం జిల్లా), రామతీర్థం (విజయనగరం), శంకరం (అనకాపల్లి), గుడివాడ, ఘంటసాల, కొండాపూర్, ఫణిగిరి, చిన గంజాం –పెదగంజాంలలో అనేక బౌద్ధ నిర్మాణాలు వెలిశాయి.

శాతవాహనులు–భాషా సాహిత్యం

''అమృతమ్ ప్రాకృత కావ్యమ్'' అని భావించిన యుగమిది. వీరి రాజభాష ప్రాకృతం. శాసనాలు, నాణాలు, ప్రాకృత భాషలో, బ్రహ్మీ లిపి'లో ఉన్నాయి. బౌద్ధ సాహిత్యాన్ని 'త్రిపీటకాలు' అనేవారు. బుద్దుడి పూర్వజన్మ కథలను బౌద్ధ జాతక కథలని పిలుస్తారు. 'కవివత్సలుడు' బిరుదాంకితుడు, శాతవాహనుల 17వ రాజు హాలుడు 'గాథాసప్తశతి' గ్రంథాన్ని ప్రాకృతభాషలో సంకలనం చేశాడు. ఆ కాలంలో మంత్రిగా ఉన్న గుణాఢ్యుడు పైశాచ భాషలో (ప్రాచీన ప్రాకృత భాష) బృహత్కథను రాసాడు. దీని ఆధారంగా 'కథా సరిత్సాగరం, తెలకమంజరీ, బుద్ధ కథాశ్లోక' వంటి ఇతర గ్రంథాలు వచ్చాయి. ధనపాలుడు రచించిన తెలకమంజరీ, సోమ దేవసూరి 'కథాసరిత్సాగరం', క్షమేంద్రుడు రాసిన బృహత్కథా మంజరి, బుధస్వామిన్ రచించిన బృహత్క శ్లోక సంగ్రహం ప్రాకృత భాషలో వెలువడ్డాయి. అయితే శాతవాహనుల సమకాలికుడైన క్షాత్రపురాజు (శకుడు) రుద్ర దమనుడు క్రీ.శ. 150లో తన గిర్నార్ శాసనాన్ని 'సంస్కృతం'లో వేయడం గమనార్హం. సంస్కృత భాష క్రమంగా శాసనభాషగా రూపుదిద్దుకుందని దీన్నిబట్టి తెలుస్తోంది. కళింగా ధిపతి ఖారవేలుడు, శకరాజు రుద్రదమనుడు, హాలుడు, గుణాఢ్యుడు విద్వాంవేత్తలుగా గుర్తింపు పొందారు. బుధస్వామి రచన 'బుద్ధ కథాశ్లోక', కుతూహలుడి 'లీలావతి' కావ్యం శాతవాహన యుగ పరిస్థితులను తెలియజేస్తాయి.

ఈ కాలంలోనే శర్వవర్మన్ సంస్కృతం రచన 'కాతంత్ర వ్యాకరణం', కొండ కుందాచారి రచన 'సమయసారం' వెలుగులోకి వచ్చాయి. 'దేశీయ భాష' కూడా ప్రాచుర్యం పొందింది. హాలుని 'గాథాసప్తశతి'లో పలు 'దేశీయపదాలు' కనిపిస్తాయి. దేశీయ భాష జానపదులై ఉండవచ్చు. తెలుగు, కన్నడ భాషలకు మాతృక అనే అభిప్రాయం ఉంది. ఇది తెలుగుకు సన్నిహితంగా ఉందని డి.సి. సర్కారు అభిప్రాయం. విద్యాబోధన బ్రాహ్మణ ఆశ్రమాల్లో, బౌద్ధ విహారాల్లో జరిగేది. ప్రముఖ విద్యాకేంద్రాల్ని 'ఘటికలు' అనేవారు. శ్రీపర్వతం (నాగార్జున కొండ) ప్రముఖ విద్యాకేంద్రంగా ప్రసిద్ధి గాంచింది.

శాతవాహనుల నాణేలు

రోమన్ నాణేలు-మనదేశ వస్తువులకు అసాధారణ గిరాకీ ఉండటం వల్ల రోమన్ వర్తకులు ముద్రించిన బంగారు నాణేలను, ముద్రించని బంగారాన్ని మనకు చెల్లించారు. విదేశీ మారకద్రవ్యంగా సంపాదించు కొన్న ఈ నాణేలను ఆభరణాలకు వెచ్చించకుండా మరలా దిగుమతు లకు ఖర్చు చేసేవారు.

దేశీయ నాణేలు-రోమన్ వాణిజ్యం బంగారం ద్వారా జరిగినా, స్థానిక పాలకులు దేశీయ వ్యాపారానికి హీనలోహ నాణేలను వాడారు. రాగి, తగరం, సీసం, పోటిన్ అనే మిశ్రమలోహ నాణేలను శాతవాహ నులు ముద్రించారు.

తొలి శాతవాహన నాణేలు

1.మస్కి, గాజుల బండ, కొండాపురం, వరంగల్లు సమీపంలో సాద్వా హన అనే పేరుతో ప్రాచీన నాణేలు లభించాయి. కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో దొరికిన నాణేలు సిముకునికి చెందినవి.

2.శ్రీకృష్ణ శాతకర్ణి 'పోటిన్' నాణేలపై ఒకవైపు ఏనుగు, బ్రహ్మి అక్షరాల్లో 'సిరిక స్వాతకణిస' అని ఉంది. రెండో వైపు ఉజ్జయిని చిహ్నం ఉంది.

3.మొదటి శాతకర్ణి నాణేలు గోళాకారంగా ఉన్న పోటిన్ నాణేలు ఒక వైపు ఉజ్జయిని చిహ్నం, భోది వృక్షం మరోవైపు 'ర-పాలేకరణిస' అని ఉంది.

4.గౌతమీపుత్ర శాతకర్ణి నాణేలపై ఏనుగు, గుర్రం, వృక్షం, సిరియా దేవత మొదలైన చిహ్నాలున్నాయి. వెనుకవైపు ఉజ్జయిని చిహ్నం ఉంది. నహపాణున్ని ఓడించాక అతని నాణేలపై తిరిగి తన బొమ్మ లతో, చిహ్నాలతో ముద్రించాడు. ఆ విధంగా పునర్ముద్రించిన వెండి నాణేలు 13,250, ఒక గుట్టగా 1906 లో నాసిగ్ వద్ద జోగల్ తంబి అనే చోట లభ్యమయ్యాయి.

1.కడపటి శాతవాహనుల నాణేలు

1.వశిష్టిపుత్ర పులోమావి నాణేలు పోటిన్ ధాతు నిర్మితాలు. ఇవి గుంటూరు, గోదావరి ప్రాంతాల్లో, దక్షిణాన కడలూర్ ప్రాంతంలో లభ్యమయ్యాయి.

2.శివశ్రీ శాతకర్ణి నాణేలు కృష్ణా, కావేరి ప్రాంతాల్లో లభ్యమయ్యాయి.

3.యజ్ఞశ్రీ శాతకర్ణి నాణేలు సోపార, గుజరాత్‌లో లభించాయి. ఇతనికి సంబంధించి వెండి, కంచు, సీసం నాణేలు లభ్యమయ్యాయి. కొన్ని నాణేలపై 'నావ' బొమ్మ కూడా ఉంది.

4.చివరి రాజైన మూడో పులోమావి నాణేలు కాంచీపురం ప్రాంతంలో లభ్యమయ్యాయి.

2 . శాతవాహనుల గురించి విదేశీ రచనలు

రోమన్ సామ్రాజ్యంతో వర్తక సంబంధాలు ఉండడం వల్ల గ్రీకు, రోమన్ నావికులు భారతదేశానికి వచ్చారు. వారిలో కొందరు అందిం చిన పుస్తకరూప సమాచారమే శాతవాహన చరిత్రకు ముఖ్య ఆధారాల య్యాయి. అటువంటి వాటిలో ఒక అజ్ఞాత నావికుడు రాసిన 'పెరిప్లస్ ఆఫ్ ద ఎరిత్రియన్ సీ' ప్రముఖమైనది. ప్లీనీ రచించిన 'ప్రకృతి చరిత్ర' (Natural History), టాలమీ రాసిన 'భూగోళ శాస్త్రం' (Geogra-phy) ముఖ్యమైనవి.

పెరిప్లస్ వివరాలు

- బరుకచ్చ రేవు పట్టణం బరుగజగా, సెమిల్లా అనే నూతన రేవు పట్టణాన్ని చౌల్‌గా గుర్తించారు.
- తూర్పుతీరంలోని కొస్టొల(ఘంటసాల), కొడ్డూరు (గూడురు-కృష్ణాజిల్లా), బరిగజ(బరుకచ్చ) రేవు పట్టణం నుంచి ఇటలీ, అరే బియా దేశాల్లో ఉత్పత్తి అయ్యే మద్యం, రాగి, సీసం, తగరం వంటి లోహాలు పగడాలు, మేలైన వస్త్రాలు దిగుమతి అవుతున్నట్లు వివరి స్తుంది.
- భారతదేశం రోమ్ నుంచి గాయకులను, అందమైన స్త్రీలను, సుగంధ లేపనాలను దిగుమతి చేసుకుంటుందని ప్రస్తావన ఉంది.
- భారతదేశం నుంచి దంతపు వస్తువులు, రత్నాలు వజ్రాలు, నూలు, సిల్క్ వస్త్రాలు, దారం, వనమూలికలు విశేషంగా ఉండేవని రాశాడు.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో వజ్రాలు, రత్నాలు, విలువైన రాళ్లు విశేషంగా లభిస్తున్నాయని తెలిపాడు.
- ఈ విధంగా ''పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ'' ఆంధ్రుల తొలి చరిత్ర రచనకు అమూల్యమైన ఆధారంగా నిలిచింది.

శాతవాహనుల నాణేలు

1.ఆంధ్ర శాతవాహనుల కాలంలో ఉపయోగించిన నాణేలు ఈ లోహా లతో తయారుచేశారు?

ఎ) రాగి బి) సీసం
సి) పోటిన్ డి) ఎ, బి, సి

2.రోమన్ వర్తకులు దేశీయ వర్తకులకు వీటిల్లో చెల్లింపులు జరిపారు?

ఎ) బంగారు నాణేలు బి) ముద్రించని బంగారం
సి) వెండి డి) పైవన్నీ

3.సాద్వాహన అనే పేరున్న ప్రాచీన నాణేలు ఈ ప్రాంతాల్లో లభిం చాయి?

ఎ) మస్కి, గాజుల బండ, కొండాపురం

బి) ఐహోలు, అలహాబాద్, కర్నూలు

సి) అమరావతి, భట్టిప్రోలు

డి) జగ్గయ్యపేట, సోపారా

4.కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో దొరికిన నాణేలను ఈ పేరుతో ముద్రించారు?

ఎ) చిముకుడు బి) కన్నా

సి) కృష్ణ డి) శాతకర్ణి

5.గౌతమిపుత్ర శాతకర్ణి పునర్ముద్రించిన నాణేలు ఇక్కడ లభించాయి?

ఎ) అమరావతి బి) జోగల్‌తంబి

సి) వినుకొండ డి) నాగార్జునకొండ

6. ఉజ్జయిని చిహ్నం, బోధి వృక్షం ఉండి గోశాకారంలో ఉన్న పోటిన్ నాణేలు ముద్రించింది?

ఎ) గౌతమిపుత్ర శాతకర్ణి బి) వశిష్టి పుత్ర పులోమావి

సి) మొదటి శాతకర్ణి డి) కుంతల శాతకర్ణి

7.స్థానిక వర్తకావసరాల కోసం వీరు కూడా నాణేలు చెలామణి చేశారు?

ఎ) వర్తకులు బి) రోమనులు

సి) మహారధి, మహాభోజ బిరుదాంకితులు

డి) అమాత్యులు

8.శాతవాహనులు ముద్రించిన నాణేలపై ఈ చిహ్నాలు కనిపిస్తాయి?

ఎ) ఏనుగు, గుర్రం, బోధి వృక్షం, నావ

బి) సింహం, రావిచెట్టు

సి) వజ్రాయుధం డి) ఏదీ కాదు

9.ఆంధ్ర దేశంలో రాజుల పేర్లు ''రణగోభద్ర'', ''రణాసమగోవ'' ఉన్న మిశ్రమలోహ (రాగి, పోటిన్) తొలి నాణేలు లభించిన ప్రాంతం?

ఎ) అకోల బి) కోటిలింగాల

సి) గాజులబండ డి) మాళ్వా

10. కింది నాణేలు శాతవాహనులవి?

ఎ) సువర్ణ బి) మసిక

సి) కర్షాపణ డి) ఎ, బి

11.ముప్పై అయిదు కర్షాపణములకు ఒక సువర్ణ మని ఎవరి శాసనం చెపుతోంది?

ఎ) శాంతశ్రీ బి) శాతకర్ణి–1

సి) ఉషవదత్త డి) పులోమావి

12.రెండు తెరచాపలు, ఒక చుక్కాని గల ఓడ బొమ్మలతో గల నాణేలను ముద్రించినవాడు?

ఎ) యజ్ఞశ్రీ శాతకర్ణి బి) కృష్ణ–1

సి) మూడో పులోమావి డి) ఏదీ కాదు

జవాబులు	1	2	3	4	5	6	7	8	9	10	11	12
	D	D	A	A	B	C	C	A	B	D	C	A